
కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 21 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# 24న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




# నేడు ఖమ్మం జిల్లాకు ట్రబుల్ షూటర్ హరీష్ రాక



- రెండు రోజుల పర్యటన...
- లగిచర్ల ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ
- పత్తి రైరులకు మద్దతుగా మార్కెట్ సందర్శన
- చింతకాని మండలంలో బీఆర్ఎస్ నేత పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న హరీష్ రావు
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ తాతా మధు

వనం నాగయ్య, కెరటం న్యూస్

నేడు రేపు ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు తన్నీరు హరీష్ రావు పర్యటించనున్నారు. 21 సాయంత్రం 4 గంటలకు లగచర్ల గిరిజన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండ ను నిరసిస్తూ సంఘీభావ ర్యాలీలో పాల్గంటారని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియాకు వెల్లడించారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండీ జిల్లా పరిషత్ అంబేద్కర్ సెంటర్ వరకు ఈ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. 22వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రత్తి మరియు మిర్చి రైతుల సమస్యలపై ఖమ్మం మిగతా 2లో..

# శంకర్‌దాదా ఆర్ఎంపీలు

- 41మంది ఆర్ఎంపీలపై ఎఫ్ఐఆర్
- అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారని ఆరోపణలు
- ఖమ్మం జిల్లాలో సంచలనం రేకెత్తించిన టీజీఎంసీ
- జూన్ నెలలో ఆకస్మిక తనిఖీలు 250 క్లినిక్‌ల్లో తనిఖీలు
- రాబోవు రోజుల్లో మరిన్ని దాడులు ఉంటాయంటున్న టీజీఎంసీ బాధ్యులు




# నడి రోడ్డుపై ఎంపీ వద్దిరాజు బైటాయింపు





# ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

- సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వాలు
- జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఇండ్ల స్థలాలు పొందాలి
- సభ్యత్వాలతో ఖమ్మం ప్రెస్ క్లబ్లో జర్నలిస్టుల కోలాహాలం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఇళ్ల స్థలాల కోసం గత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం తీపికబురు అందించింది. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ మిగతా 2లో..

# నేడు ఖమ్మం జిల్లాకు ట్రబుల్ షూటర్ హరీష్ రాక





(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ మార్కెట్ సందర్శన మరియు రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం (తెలంగాణా భవన్)లో మీడియా సమావేశంలో పాల్గొంటారు. 12 గంటలకు చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు బోజడ్ల ప్రభాకర్ గారి కుటుంభ సభ్యులను మరియు కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసుతో జైలు జీవితం గడి పిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెం ట్యాల పుల్లయ్య గారిని పరామర్శిస్తారు, అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్షం వల్ల మృతి చెందిన రైతు గూని ప్రసాద్ గారి కుటుంభ సభ్యులను పరామర్శిస్తారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**కొత్తగూడెం, కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం జరిగిన పలు శుభకార్యాల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ములకలపల్లి మండలం చాపరాలపల్లిలో నల్లమోతు సుబ్బయ్య మనుమరాలు నిశ్చితార్థం వేడుకల్లో కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ములకలపల్లి మండలం చాపరాలపల్లిలో వ్యాపారస్తులు నున్నా జగదీష్ కుమారుని వివాహం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలో శ్రీమంతుల ఆనంద్ కుమారుడు, కడెం కృష్ణార్జునరావు మనుమరాలు ల నిశ్చితార్థం వేడుకల్లో కొత్వాల పాల్గొని ఆశీర్వదించారు. పాల్వంచ కొమ్ముగూడెం నివాసి, మెప్మా ఆర్ పీ మొగిలి సంధ్య, మొగిలి రమేష్ ల మనుమడు బారసాల వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు.

# ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

(మొదటి పేజీ తరువాయి..)

కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ - ఖమ్మం నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత అక్రిడిటే షన్‌తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. జర్నలిస్టులు ఐక్యమ త్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడ బ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ... జర్నలిస్టులు





తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి మా సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటిం చారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధన లననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారా లను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, నలజాల వెంకట్రావు, చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన విజయవంతం చెయ్యండి :గుంతేటి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డిసెంబర్ 1న హైదరాబాద్ జింఖానా(పేరేడ్) గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపోజు రమేష్ పిలుపునిచ్చారు బుధవారం ఖమ్మం అంబేద్కర్ భవన్లో ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన ఇన్చార్జిల సమావేశంలో గోపోజు రమేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సభ జన సమీకరణకై మాల ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నేతలు గ్రామాలలోని మాల పెద్దలు ఆయా ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని సభ జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో చైర్మన్ మదిర ఇంచార్జ్ లింగాల



రవికుమార్ సహా ఇన్చార్జ్ కో కన్వీనర్ దామల్ల సత్యనారాయణ కొర్లపాటి చిరంజీవి వైరా ఇంచార్జ్ రాష్ట్ర కో కన్వీనర్ ముదుసు జాకబ్ ప్రతాప్ రాష్ట్ర కో చైర్మన్ సహా సలహాదారులు మోటపోతుల బాబురావు పాలేరు ఇన్చార్జ్ రాష్ట్ర కో కన్వీనర్ గుమ్మడి కనకరాజు సహాఇన్చార్జి మెట్టు వెంకటేశ్వర్లు ఖమ్మం ఇంచార్జ్ రాష్ట్ర కో కన్వీనర్ కొరివి దయానంద్ సహా ఇన్చార్జి కొట్టె సుధాకర్ సత్తుపల్లి ఇంచార్జ్ రాష్ట్ర కో -కన్వీనర్ మేకతోటి కాంతయ్య సహా ఇంచార్జి కత్రం పుష్పరాజ్ వివిధ నియోజకవర్గ సహాయం చార్జీలు కో కన్వీనర్స్ కొరివి భాస్కర్ కొప్పుల లక్ష్మీ నరసింహారావు ఎజ్జు ఏలియా బిందె రామష్ కుమ్మరి వీరబాబు కొప్పుల రామారా వు పాగా యోనా నార్మల్ వెంకన్న రెంటాల ప్రసాద్ బుచ్చయ్య ఫిరంగి నరసింహారావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 24న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో నిర్వహణ
- ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య
- దేశ ప్రయోజనాల కోసమే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక
- నల్లచట్టాలు, సీసీఏకు వ్యతిరేకంగా వేదిక ఉద్యమాలు
- సామాజిక స్పృహ..ఆనాటి స్ఫూర్తిని మననం చేసుకుంటాం
- వేలాదిగా తరలిరానున్న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు
- ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్లు వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎం. సుబ్బారావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో 24వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ వెల్లంపల్లి




శ్రీనివాసరావు, ఎస్ ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు తెలిపారు. ఈ సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు వెయ్యి నుంచి 15 వందల మంది వరకు హాజరుకానున్నట్లు చెప్పారు. దీనికి ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి. కృష్ణయ్య హాజరవుతారని పేర్కొన్నారు. ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు, సుబ్బారావు మాట్లాడారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఎస్ఎఫ్ఐ జెండాను అత్యంత సీనియర్ నాయకులు ఆవిష్కరించాక, రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. అనంతరం ప్రముఖ ఉపన్యాసకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, మరో వక్త వి. కృష్ణయ్య, ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ ఐసీ ఘోష్ (ఇంకా ఖరారు కాలేదు) ప్రసంగిస్తారని వివరించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల కళా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి 1970 నుంచి ఎస్ఎఫ్ఐలో పనిచేసిన ప్రస్తుత, మాజీ ప్రముఖ ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న అనేకమంది హాజరవుతారని తెలిపారు. ఈ సమ్మేళనం నిర్వహించే ఎస్ ఆర్ గార్డెన్ ప్రాంగణానికి ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి, మీటింగ్ హాల్ కు ఉమ్మడి జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేసిన మాటూరి రామచంద్రరావు పేర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, ఉమ్మడి పౌర స్మృతికి వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాలు, మల్ల యోధులకు మద్దతుగా పోరాటాల్లో వేదిక భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ దేశ ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుదామని తాము నిర్ణయించిన వెంటనే తాము ఆశించిన దానికన్నా ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. నాటి ఉద్యమ స్ఫూర్తితో ఆర్థిక సహాయ సహకారాలు లభించాయని తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు 22 మందితో సన్నాహక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని మననం చేసుకుంటూ... సమాజ, దేశ ప్రయోజనాల కోసం నేడు ఏమి చేయగలమనే దిశగా సాగే ...ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులకు ఈ సమ్మేళనం కో-కన్వీనర్ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ముందుగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి ఎస్ డీ జావీద్ ప్రెస్ మీట్ లోని వక్తలను వేదికకు పరిచయం చేశారు.

## హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయండి:- లింగాల కమల్ రాజు

- చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో పర్యటన
- జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**చింతకాని, కెరటం న్యూస్**



మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో ఈ నెల 22న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి పర్యటనను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమల్ రాజు గారు మాట్లాడుతూ 22న ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో తన్నీరు హరీష్ రావు గారు పర్యటిస్తారని,ఈ సందర్భంగా పలు రైతు కుటుంబాలను పరామర్శించి, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య గారి పై అక్రమ కేసు పెట్టి జైలుకు తరలించిన నేపథ్యంలో వారిని పరామర్శించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు అని తెలిపారు. ఈ పర్యటనను బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపీ రఘురాం రెడ్డికి డీఆర్ యూసీసీ సభ్యుడి కృతజ్ఞతలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో దక్షిణ మధ్య రైల్వే( సికింద్రాబాద్) డివిజనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్ యూసీసీ) నామినేటెడ్ సభ్యుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన యరమల శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ఎంపీ రఘురాం రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఉభయ జిల్లాల్లో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలని.. స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రైల్వే బోర్డు సమావేశాల్లో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొత్తగూడెం నుంచి పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించాలి

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణంలో మధిర టౌన్ పోలీస్ వారు మరియు శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ ర్యాలీగా హెల్మెంట్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వాహనం నడిపే వాహనం దారుడు సురక్షితంగా తన గమ్యానికి చేరేందుకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలి. రోడ్డుపై అడుగు పెడితే చాలు.. ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది, చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుంది. సుఖవంతమైన ప్రయాణానికి, వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయి, అయితే ప్రమాదాల నివారణకు, ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తెలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వాహనదారులు వాహన



వేగం నిర్దీత వేగం కంటే తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి. అలాగే చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి హెల్మెంట్ పెట్టుకోకపోవడం, వాడకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెంట్ పెట్టుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చు. హెల్మెంట్ అన్ని సంధర్భాల్లో దానిని ధరించిన వారి ప్రాణాలను రక్షిస్తాయని చెప్పలేం, కానీ ఏ కాస్త అవకాశం దొరికినా వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసే అవకాశం ఉంటుంది, మధిర పట్టణ ప్రజలందరూ విధిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలి. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్ ఐ సంధ్య, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ కృష్ణ, సైదులు మరియు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మరియు కాలేజ్ లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై ఎంపీ వద్దిరాజు బైటాయింపు

**వరంగల్, కెరటం న్యూస్**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ ఏస్పీ క్యాంప్ కార్యాలయం ఎదుట పార్టీ ప్రముఖులతో కలిసి బుధవారం రాత్రి రోడ్డుపై బైఠాయించారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు గురువారం మహబూబాబాద్ లో తలపెట్టిన మహాధర్నాకు అనుమతివ్వాలంటూ ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి ఆందోళనకు దిగారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్



ముఖ్య అతిథిగా హాజరై మహాధర్నాకు మొదట అనుమతిస్తామని ఏస్పీ మాట ఇచ్చి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చా రు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు" నశించాలి నశించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి","డౌన్ డౌన్ బీఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాకు అనుమతి స్తామని చెప్పి మాట ఏస్పీ డౌన్ డౌన్","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "ఉపసంహరించాలి ఉపసంహరించాలి లగచర్లలో రైతులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలి"వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","అనుమతివ్వాలి అనుమతివ్వాలి కేటీఆర్ పాల్గొనే మహాధర్నాకు అనుమతివ్వాలి "అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ నాయక్, యాకూబ్ రెడ్డిలతో పాటు పలువురు పార్టీ ప్రముఖులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో హనీవెల్ యూత్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం



**ఖమ్మం ఎడ్యుకేషన్ కెరటం న్యూస్**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు జనరేటివ్ ఏ.ఐ.లు ప్రపంచాన్ని శాసిస్తున్నాయని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు.బుధవారం ఐ.సి.టి. అకాడమీ మరియు హనీవెల్ సంయుక్తంగా నిర్వహించే 15 రోజుల యూత్ ఎంపవర్మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ, ప్రపంచ పోకడలకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక కోర్సులపై పట్టు సంపాదించాలని వారిని కోరారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ మరియు హనీవెల్ సంస్థ ఆధ్వర్యంలో తమ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై రానున్న 15 రోజుల పాటు శిక్షణను ఇప్పిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. యూత్ ఎంపర్మెంట్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, చేయబడిన విద్యార్థులకు ఉచిత శిక్షణను ఇప్పించనున్నట్లు వారు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందుతాయని వారు తెలిపారు. కార్పోరేట్ సోషల్ రెస్పాంసిబిలిటి (సి.యం.ఆర్) లో భాగంగా ఎంపిక చేసిన కళాశాల విద్యార్థులకు నిర్వహించే శిక్షణలలో ఇటీవల సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ అందుకున్న తమ కళాశాలను ఎంపిక చేయడం తమకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. జనరేటివ్ ఏ.ఐ. మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు పైథాన్ వంటి అత్యాధునిక కోర్సులపై శిక్షణను ఇవ్వనున్నట్లు, ప్రాక్టికల్ లాబ్స్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అతిథుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.టి. అకాడమీ స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా, ప్రాజెక్ట్ కోఆర్డినేట్ బి. దిలీప్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాఃఎ ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డాఃఎ జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలు...

- **డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలని, వీటిని విద్యార్థులు, ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీలలో విజేతలకు డిప్యూటీ మేయర్ బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదివి గ్రూప్- 4, ఏఈ, ఎక్సైజ్ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎంఈవో వీరాస్వామి, ఖమ్మం శాంతినగర్ హైస్కూల్ హెచ్ఎం డాన్ బోస్కో గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి ఇమామ్, గ్రంధాలయ ఉద్యోగులు భాస్కర్ కనకవల్లి లలిత, కుమారి, రవి బాబు, విజయ కుమారి, రోజా, కిషోర్, శ్రీనివాస్, రోహిత్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌కు కార్మికుల సమస్యలపై వినతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఐఏఎస్ వారి సొంత పనిమీద జమ్మూకాశ్మీర్ వెళ్లి తిరిగి వచ్చిన మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా ఐఎన్ టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి వై పాషా కలిసిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల ఇబ్బందులను వారికి తెలియజేయడం జరిగింది గత ప్రభుత్వం మే డే సందర్భంగా వేయి రూపాయలు వేతనం పెంచాలని నిర్ణయించడం జరిగింది. ఖమ్మం కార్పొరేషన్లో పనిచేస్తున్న గార్డెన్ వర్కర్స్ లకు వేతనం ఇవ్వాలని మరియు డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న ఇబ్బందులను ట్రాక్టర్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగింది మరియు 4 నాలుగు నెలల క్రితం సానిటరీ వర్కర్ జానీ చనిపోయిన విషయాన్ని గుర్తు చేసి వారికి రావాల్సిన ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరడం జరిగింది. తదు పరి వారి ఇంట్లో ఒక ఉద్యోగం ఇవ్వాలని కోరాటం జరిగింది కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్క ర్లు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు అన్ని విషయాలు క్లుప్తంగా విని సానుకూలంగా స్పందించ డం జరిగింది వీలైనంత తొందర్లో కార్మికులందరికీ ఇన్సూ రెన్స్ చేపిస్తామని ఐఏఎస్ చెప్పడం జరిగింది. తొందరలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## పర్ణశాల సీతారాములకు బంగారు మంగళ సూత్రాలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 20:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయం పర్ణశాల సీతారాముల కు భద్రాచల వాస్తవ్యులు శ్రీ పిన్నింటి రాజశేఖర్, కమల దంపతులు 4 గ్రాముల రెండు బంగారు మంగళ సూత్రముల ను, భద్రాచల మహిళా భక్తబృందం 4 గ్రాముల మూడు బంగారు సూత్రములను ములమూర్తులకు, కల్యాణ మూర్తుల కు ఉపయోగించే విధముగా ఆలయ అర్చక స్వాములు అయి న శేషం కిరణ్ కుమారాచార్యులు ముఖ్య అర్చక, భార్గవాచా ర్యులు, నరసింహాచార్యులు సమక్షంలో బుధవారం ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్‌కి విరాలముగా సమర్పించారు. విరా ళంగా అందించిన బంగారు ఆభరణాల విలువ సుమారు 55 వేల రూపాయలు ఉంటుందని దాతలు తెలిపారు.

**పర్ణశాల రామయ్యకు పునర్వసు కళ్యాణం**

పర్ణశాల ఆలయంలో మాస నక్షత్రం సందర్భంగా పునర్వసు కళ్యాణం బుధవారం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఏడు గంటలకు బాల భోగం నివేదన, ఉత్సవ తిరుమంజనం నూతన పట్టు వస్త్రాలంకరణ, 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి కళ్యాణం ప్రారంభంకాగా, విశ్వక్సేన పూజ పుణ్యా హవాచనం, యోత్రా ధారణ, కంకణ ధారణ యజ్ఞోపవీధా రణ, స్వామి వారి అమ్మవారి ప్రవరలు మహా సంకల్ప మంగ ళాష్టకాలు, మధుపర్కాలు సమర్పణ,జిలకర బెల్లం సమర్పణ, మాంగల్య పూజ మాంగల్య ధారణ,ఆశీర్వచనం, మంగళ హారతి వంటి కార్యక్రమాలునిర్వహించారు.మధ్యాహ్నం 12. 30 నిమిషాలకు స్వామి వారి తిరువారాధన రాజబోగ నివేదన, భక్తులకు విశేష ప్రసాదం అందించారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమయాన్ని వృధా చేయకుండా చదువులపై దృష్టి సారించండి

- **ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు సూచించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్**
- **లక్ష్మీ నగరం ఏకలవ్య పాఠశాల ఆకస్మిక తనిఖీ**
- **కళాశాలకు చెడ్డ పేరు తెచ్చేలా విద్యార్థినీ విద్యార్థులు ప్రవర్తిస్తే కళాశాల నుండి బయటకు పంపుతామని హెచ్చరిక.**

**విద్యార్థులకు**

- **అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు ఆదేశం**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 20:** సమయాన్ని వృధా చేయ కుండా చదువుపై దృష్టి సారించి బాగా చదివి అనుకున్న లక్ష్యం సాధించాలని, పాఠశాల, కాలేజీకి చెడ్డపేరు వచ్చే పనులు మానుకోవా లని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.బుధవారం ఏకలవ్య పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. కళాశాలలోని రికార్డులను, తరగతి గదులను, డైనింగ్ హాల్, డార్మెటరీ, వంటశాలను పరిశీలించారు. కళాశాలలోని సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడి యట్ అన్ని గ్రూపుల విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుపై తప్ప వేరే విషయాలపై దృష్టి మర ల్చకూడదని కళాశాల తరఫున మెనూ విష యంలో వసతి సౌకర్యాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని విద్యార్థులకు సూచిం చారు. ఇప్పటి నుంచే మనసులో ఒక గోల్ పెట్టుకుని బాగా చదివి ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్లుగా ఉద్యోగాలు పొంది స్థిరపడి తల్లిదండ్రులకు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సబ్జెక్టుకు సంబంధించిన ఫ్యాకల్టీలు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా సబ్జెక్టులు బోధిం చాలని. బయట వ్యక్తులు ఎవరు కళాశాల



లోకి రాకుండా సిబ్బంది చూడాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల పట్ల సంబంధిత ప్రిన్సి పాల్ ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థినీ విద్యా ర్థుల నడవడికను కదలికలను గమనించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని కళాశాల విషయాలు బయ టకు రాకుండా చూడాలని, మెనూ ప్రకారం తప్పనిసరిగా ప్రతిరోజు వారికి పౌష్టికరమైన ఆహారము అందించాలని అన్నారు. కళాశాల లో ఉన్న పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, చలికాలం నడుస్తున్నందున విషపూరితమైన క్రిమి కీటకాలు బయట సంచరిస్తూ ఉంటాయని రాత్రిపూట ఎవరు బయటకు రాకూడదని ఆయన అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు మాత్రం చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు పొందాలని క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పియానో కీబోర్డ్ లో నేషనల్ ప్రైస్ సాధించిన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి నేషనల్ హాకీ టీంలో ఆడాలని కుతూహలంగా ఉందని పిఓ దృష్టికి తీసుకురాగా దానికి సంబంధించిన కిట్టు అందిస్తానని విద్యార్థికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ నాగార్జున రావు కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పర్యటనను విజయవంతం చేద్దాం...

**బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల పిలుపు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేడు, రేపు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఖమ్మం పర్యటన సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం అజయ్ కుమార్ గారి నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ రావు ఖమ్మం పర్యటన లో భాగంగా లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన బాధితులకు సంగీభావంగా ర్యాలీ మరియు పత్తి మార్కెట్ నందు రైతులను మద్దతు ప్రకటించాలని పత్తి మార్కెట్ సందర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, నాగండ్ల కోటేశ్వరరావు, మక్బుల్, శీలంశెట్టి వీరభద్రం, కూరాకుల వలరాజు, బిక్కసాని జస్వంత్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, పసుమర్తి రాంమోహన్,దనాల శ్రీకాంత్, రుద్రగాని ఉపేందర్, మోతరపు సుధాకర్, మాటేటి నాగేశ్వరరావు, ప్రసన్న కృష్ణ, మెంతుల శ్రీశైలం, మండల అధ్యక్షులు వీరు నాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,అడ్వకేట్ తిరుమలరావు,మేకల సుగుణరావు, పల్లా రాజశేఖర్, పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, రామకృష్ణ, భాస్కర్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,



నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకర్‌దాదా ఆర్‌ఎంపీలు

- 41మంది ఆర్‌ఎంపీలపై ఎఫ్‌ఐఆర్
- అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారని ఆరోపణలు
- ఖమ్మం జిల్లాలో సంచలనం రేకెత్తించిన టీజీఎంసీ
- జూన్ నెలలో ఆకస్మిక తనిఖీలు 250 క్లినిక్‌ల్లో తనిఖీలు
- రాబోవు రోజుల్లో మరిన్ని దాడులు ఉంటాయయంటున్న టీజీఎంసీ బాధ్యులు






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రోగులకు వైద్యం అందించకుండానే వైద్యం చేసినట్టుగా... ఇన్ పేషెంట్‌గా చేరకుండానే తమ హాస్పిటల్‌లో చేరినట్టుగా, వైద్యం అందించినట్టుగా, సర్జరీలు చేసినట్టుగా నకిలీ బిల్లులు పెట్టి సీఎంఆర్‌ఎఫ్ నిధులు బొక్కారన్న ఆరోపణలతో ఇప్పటికే ఖమ్మం నగరానికి చెందిన శ్రీవినాయక, శ్రీకర, గ్లోబర్, ఆరెంజ్, మేఘశ్రీ, వైష్ణవి, సుజాత, న్యూ అమృత, జేఆర్ ప్రసాద్ ఆసుపత్రులపై విజిలెన్స్, సీఐడీ కేసులు నమోదు చేసింది.. నేడో రేపో ఆయా కుంభకోణాలకు పాల్పడిన హాస్పిటళ్ల యాజమాన్యాలను అరెస్టు చేస్తారన్న చర్చ జరుగుతుండగానే.. తాజాగా ఖమ్మం జిల్లాలో అర్హతకు మించి వైద్యం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంబీబీఎస్ వైద్యులను తలపించేలా క్లినిక్‌లు నిర్వహిస్తూ అన్ని రకాల మందులు వాడుతూ...ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న అభియోగంతో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఏకంగా 41 మంది ఆర్‌ఎంపీలు, పీఎంపీలపై కేసులు (ఎఫ్‌ఐఆర్) నమోదు చేయడం సంచలనంగా మారింది. ఖమ్మం జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఆర్‌ఎంపీలపై కేసులు, ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడంతో అరెస్టులు కూడా ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలో టీజీఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపిన వివరాలకు సంబంధించి ప్రత్యేక కథనం...

**తొలుత 122 మంది నకిలీ వైద్యుల గుర్తింపు..**

డాక్టర్ అంటే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది.. చేసిన వైద్య సేవలకు డబ్బులు వస్తాయి, మంచి హస్తవాసి అయితే ఇక తిరుగుండదు.. సొసైటీలో డాక్టర్‌కు అత్యంత విలువ, ప్రత్యేకత ఉంటుంది.. కానీ డాక్టర్లు కాకపోయినా వైద్యం అందించి ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారన్న ప్రచారం జోరుగా ఫిర్యాదులు అందడంతో ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఖమ్మం జిల్లాలోని ఆర్‌ఎంపీలు, పీఎంపీలపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే 2024 జూన్15న నెలలో వివిధ బృందాలుగా ఏర్పడిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా.మహేష్‌కుమార్, వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, తదితర కమిటీ సభ్యులు మొత్తం 250 ప్రయివేటు క్లినిక్‌పై తనిఖీలు చేశారు. ఇందులో కొందరు ఆర్‌ఎంపీలు, పీఎంపీలు తమ క్లినిక్‌లను వదిలి పారిపోయారని టీజీఎంసీ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి (టీజీఎంసీ), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఖమ్మం జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో 122 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. టీజీఎంసీ, ఐఎంఏ సంఘాలకు చెందిన 30 మంది సభ్యులతో సహా పది బృందాలు పలు ప్రథమ చికిత్స కేంద్రాలు, అనధికార క్లినిక్‌లను తనిఖీ చేశాయి. "ఖమ్మం అర్బన్, రూరల్, కూసుమంచి, ఎం వెంకటాయపాలెం, నేలకొండపల్లి, కొణిజర్ల, ముదిగొండ, వైరా, తల్లాడ, ఏనుకూరు, జూలూరుపాడు, కల్లూరు, కొత్తగూడెం, సుజాత నగర్, బీఎం బంజెర, రఘునాధపాలెం, కారేపల్లి, ముల్కలపల్లి, టేకులపల్లి, కామేపల్లి, ఇల్లందు, ముచ్చర్ల, తిమ్మారావు పేట, తిరుమలాయ పాలెం, పిండిప్రోలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి రికార్డు స్థాయిలో 122 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసి యాక్ట్)లోని సెక్షన్ 34 మరియు 54 కింద కేసులు నమోదు చేయబడతాయి" అని టిజిఎంసి జూన్ 15న ఒక ప్రకటనలో తెలిపింది. ఎలాంటి మెడికల్ క్వాలిఫికేషన్ లేకుండానే నకిలీ వైద్యులు ఆర్ ఎంపీ, పీఎంపీ బోర్డులను వాడుతూ యాంటీబయాటిక్, స్టెరాయిడ్ ఇంజక్షన్లు, పెయిన్ కిల్లర్స్ రాస్తున్నట్లు గుర్తించారు. ప్రథమ చికిత్స కేంద్రాల ముసుగులో రహస్యంగా అబార్షన్లు, మోకాళ్ల నొప్పులకు అధిక మొత్తంలో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు టీజీఎంసీ ఎథికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదే రోజున తెలిపారు.




**41 మంది నకిలీ వైద్యులపై కేసులు..టీజీఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం 41 మంది నకిలీ ఆర్‌ఎంపీ, పీఎంపీల పై ఎస్‌ఐఆర్ నమోద్కైనట్లు రాష్ట్ర వైద్య మండలి అధికారులు మంగళవారం తెలిపారు. అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని వీరిపై ఫిర్యాదు అందగా ఎన్‌ఎంసీ చట్టం 34, 54 ప్రకారం పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు వైద్యమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. శ్రీనివాస్ తెలిపారు. వైద్యమండలిలో రిజిస్ట్రేషన్ లేకుండా ఎవరూ అల్లోపతి మందులు రాయ కూడదని, ఈ నేరానికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారని వెల్లడిరచారు. రాష్ట్రంలో అర్హత లేకుండా వైద్యం అందిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదనీ, అలాంటి వారిపై నిరంతరం దాడులు, తనిఖీలు చేపట్టి గుర్తించి కేసులు నమోదు చేస్తామని టీజీఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు.



**తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయి.... శ్రీనివాస్, టిజీఎంసీ వైస్ చైర్మన్**

టీజీఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాలో నకిలీ వైద్యులుగా 41 మందిపై పోలీసు రికార్డుల్లో ఎఫ్‌ఐఆర్ అయిందనీ, ఈ తనిఖీలు మళ్లీ కొనసాగుతాయని ప్రజారోగ్యమే మా లక్ష్యమని అయన అన్నారు.

# ఆకర్షణీయమైన ఆఫర్లకు కేరాఫ్ మలబార్

- ఘనంగా బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ఫెస్టివల్ ఆవిష్కరణ
- ముఖ్య అతిథులుగా డా.రాధికా రాణి, డా. లలిత

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బాధ్యతాయుతమైన ఆభరణాల సంస్థగానే కాకుండా, ప్రపంచంలోని అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపార సమ్మేళనాల్లో ఒకటిగా పేరు గాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, భారతదేశంలోని అన్ని మలబార్ షోరూముల్లో 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ఫెస్టివల్' ను బుధవారం ఘనంగా ప్రారంభించింది, మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ ఫ్లాగ్షిప్ బ్రైడల్ జ్యువెలరీ ప్రచారంలో భాగంగా, ఈ సంవత్సరం బంగారం, డైమండ్, పోల్కీ, విలువైన రత్నాభరణాలు మరియు మరెన్నో ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ కలెక్షన్లను పరిచయం చేస్తుందని సగర్వంగా ప్రకటించింది. ఖమ్మం మలబార్ వేదికగ జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డా.రాధికా రాణి, డా.లలిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 డిసెంబర్ 8వ తేదీ వరకు, మలబార్ గోల్డ్ డైమండ్స్ అందిస్తున్న ఈ ప్రత్యేక ఆఫర్ వ్యవధిలో, బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25% వరకు తగ్గింపును, జెమ్ స్టోన్ మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25శాతం తగ్గింపును మరియు వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపును అందిస్తోందని అన్నారు. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ %�al%




డైమండ్స్ అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని కూడా అందిస్తోంది. ఈ సదుపాయం ద్వారా కస్టమర్లు కనీ కనీసం 10శాతం అడ్వాన్స్ చెల్లించి ఆభరణాలన ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసిన రోజు బంగారం ధర లేదా కొనుగోలు చేసే రోజు బంగారం ధర, ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ ధరను చెల్లించి ఆభరణాలను సొంతం చేసుకోవచ్చని తెలిపారు.

బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ఫెస్టివల్ ప్రారంభం గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎమ్.పి. అహమ్మద్ మాట్లాడుతూ, "బ్రైడ్స్ ఆఫ్ ఇండియా క్యాంపెయిన్ ద్వారా ఆధునిక వధువుల కోసం మేము ప్రతి సంవత్సరం ప్రవేశపెడుతున్న విశిష్టమైన డిజైన్లు, సరికొత్త ఆవిష్కరణలు మరియు ఆకర్షణీయమైన ఆఫర్లు కారణంగా, అత్యంత ప్రజాదరణ పొందిన బ్రైడల్ జ్యువెలరీ కాంపెయిన్ గా అవతరించింది. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని ఆధునిక వధువులకు అద్భుతమైన డిజైన్లను అందించాలనే మా మిషన్కు అనుగుణంగా, కొన్ని అసాధారణమైన బ్రైడల్ జ్యువెలరీ కలెక్షన్లను మేము ప్రారంభించడంతో పాటు, మా నాణ్యత మరియు స్వచ్ఛత హామీతో, మా గబ్రైడల్ జ్యువెలరీ కలెక్షన్లు వధువులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి" అన్నారు.

'వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్' పథకం ద్వారా భారతదేశంలోని అన్ని మలబార్ షోరూముల్లో బంగారానికి స్థిరమైన ధరలను అమలు చేస్తూ, మలబార్ గోల్డ్ & డైమండ్స్ తమ వినియోగదారులకు అసాధారణమైన విలువను మరియు సేవలను అందించడానికి కట్టుబడి ఉంది, మలబార్ వాగ్దానంలో భాగంగా, ప్రతి ఆభరణంతో పాటు రాయి బరువు, నికర బరువు మరియు ఆభరణాల తయారీ ఛార్జీని సూచించే సవివరమైన పారదర్శక ధరల పట్టికతో వినియోగదారులకు ఆభరణాలు అందిస్తుంది. ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత ఆభరణాలను మార్చుకునేటప్పుడు బంగారానికి 100% విలువ కట్టడం మరియు బంగారం స్వచ్ఛతను ధృవీకరించే HUID హాల్మార్క్ కలిగి ఉండటం ద్వారా కూడా వినియోగదారులు ప్రయోజనం పొందుతారు, అంతే కాకుండా, IGI మరియు GIA ధృవీకరించిన వజ్రాభరణాలు 28-పాయింట్ల నాణ్యత తనిఖీతో లభించడం, బైబ్యాక్ గ్యారెంటీ, ఆభరణాలకు ఏడాది పాటు ఉచిత బీమా, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరించడం మరియు ఉద్యోగులకు సరైన వేతనాలు, ప్రయోజనాలు మరియు మంచి పని ప్రదేశం కల్పించడం వంటి ఎన్నో పద్ధతులు మలబార్ పాటిస్తుంది.

**మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి:**

1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, భారత దేశంలో వైవిధ్యభరితమైన ప్రముఖ వ్యాపార సమ్మేళనం మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ. 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా 6వ అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్గా స్థానం సంపాదించింది మరియు డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్లో 19వ ర్యాంక్ సైతం పొందింది. భారతదేశం, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూఎస్ ఏ, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాలలో కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు, హోల్సేల్ యూనిట్లు మరియు ఫ్యాక్టరీలతో పాటు, 360 షోరూములకి పైగా బలమైన రిటైల్ నెట్వర్క్ తో విస్తరించింది. కస్టమర్లు తమకు ఇష్టమైన ఆభరణాలను, భరణాలను, ఎప్పుడైనా ఎక్కడి నుండైనా వారి ఇళ్ల నుండే కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తుంది మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆన్లైన్ స్టోర్ www.malabargoldanddiamonds.com ఆరోగ్యం, గృహనిర్మాణం, ఆకలి లేని ప్రపంచం, విద్య, పర్యావరణం మరియు మహిళా సాధికారత మొదలగు అంశాలు మలబార్ గ్రూప్ వ్యాపారంలో సమ్మిళితమై ముఖ్యమైన సిద్ధాంతాలుగా కొనసాగుతున్నాయి.

# ముగిసిన గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

- 4,22,151 రూపాయలు పెనాల్టీలు రికవరీలు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 20:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 1-04 - 2023 నుండి 31 -03- 2024 వరకు చేపట్టిన పనులకు గాను దుమ్ముగూడెం మండలలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక బుధవారంతో ముగిసింది. మండలానికి చెందిన 37 గ్రామపంచాయతీల లో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులకు గాను మంగళ, బుధ వారాలలో రెండు రోజులు పాటు ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఇందులో భాగంగా తనకే బృందాలు 5-11-2024 నుండి 18-11-2024 వరకు గ్రామాలలో




గ్రామ పంచాయతీలలో పర్యటించి జరిగిన పనులపై పరిశీలన జరిపి నివేదికను తయారు చేయగా దుమ్ముగూడెం మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయము సామాజిక తనిఖీ ప్రజావేదికలో చదివి వినిపించి లోపాలను నిధులు దుర్వినియో గం తదితర అంశాలను ప్రజా వేదిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ సామాజిక తనిఖీలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన రూ 258500. పెనాల్టీ విధించగా, రూ 163651లు రికవరీ విధించారు. సామాజి తనిఖీ ప్రజావేదికలో అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, అసిస్టెంట్ విజిలెన్స్అధికారి అనూష, అంబుడ్స్ పర్సన్ నాగ ప్రకాష్, ఎంపీడీవో ఈదయ్య, ఎం పి ఓ ముత్యాలరావు, ఏపీవో సుకన్య, సామాజి తనిఖీ బృందం ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు, క్షేత్రస్థాయి సహాయకులు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.